సెప్టెంబరు నెలలో ఓ అందమైన రోజు. వసంత ఋతువులో పూచే పూల జాతులన్నీ అద్భుతంగా పూచి వున్నాయి. పెద్ద రోజాలు గుత్తులు గుత్తులుగా పూచి తోటల్లో పరిమళాన్ని వెదజల్లుతున్నాయి. నీలాకాశంలో దూది పింజల్లాంటి




మేఘాలు లేజీగా కదులుతున్నాయి. పిల్ల గాలులతో రోజులు ఆహ్లాదకరంగా వున్నాయి. రోజులు దీర్ఘంగా తోచి గడప డానికి కష్టతరంగా వున్నాయి.

ఇండియాలోని ఇంగ్లీషు కుటుంబాలు కాలం గడపడానికి ఎన్నోవిధాల వినోదాలతో హడావిడిగా వున్నారు. బోర్ కొట్టకుండా వుండేందుకు వారు సృష్టించుకున్న ఎన్నో వ్యాపకాలు... బాలరూమ్ డాన్సెస్... జింఖానాలు... పోలో గేమ్స్... పిక్‌నిక్స్... బ్రిడ్జి టోర్నమెంట్స్... క్రికెట్... ఫాన్సీడ్రెస్ బాల్స్... అమెచ్యూర్ థియేట్రికల్స్... అంతం లేని తాగుడు... తిండి... నవ్వులు... ఫన్... ఎంజాయ్ మెంట్... హేంగోవర్స్... ఇదీ దైనందిన కార్యక్రమం.... ఎడతెగని ఏక్టివిటీ....

ఇండియాలో వున్న బ్రిటిష్ కమ్యూనిటీకి ఇంతకంటే ఏం చేయాలో తోచదు ఈ రోజుల్లో.

భయంకరమైన వేడి, చెమటలు, గాలిలో తేమ, డయేరియా, డిసెంటరీ, కలరా, టైఫాయిడ్, స్మాల్‌పాక్స్, ఇంకా ఇతర జబ్బులూ, చావు ఏ క్షణాన్నైనా మీదపడి కబళించే ఈ దేశంలో ఇంకా ఎవరైనా ఏం చేయగలరో మీరే చెప్పండి?

ఈ దేశంలోని ఆంగ్లేయులు రూట్‌లెస్ పీపుల్! తాడూ బొంగరం లేకుండా, సాంస్కృతిక బంధాల్ని సుస్థిరం చేసుకుందామనే తపనతో ఇండియాలో ఇంగ్లండ్‌ని సృష్టించాలనే ప్రయత్నంలో విఫలమవుతూ ఆ వైఫల్యంలోని ట్రాజెడీని మరిచిపోవడానికి యెప్పుడూ కృషి చేస్తూ ఏదో విధంగా తమ్ముతాము మోసగించు కుంటూ బతికే సామాన్య ఆంగ్లేయులు ఎక్కువ మంది.

ఇండియా వారిని సెటిల్ కానీయదు. ఏదో కొత్త స్వరూపాన్ని ప్రతి రోజూ, ప్రతి నెలా, ప్రతి సంవత్సరం చూపిస్తూ వారిని మానసికంగా పెర్మనెంట్ షాక్‌లో వుంచుతుంది.

ఈ మనుషులు... వారివేష భాషలు... వారి మతాలు... వారి దేవుళ్లు... గుళ్లు... గోపురాలు... ఈ మనుషుల ప్రవర్తనలో స్పష్టత కోసం ఆంగ్లేయులు వెదికితే అది వారికి లభించదు.

ఇండియా రంగు రంగుల దారాలతో అల్లిన మేజిక్ కార్పెట్ కాంప్లెక్స్ పజిల్... సమాధానం లేని పొడుపు కథ... రిడిల్... శాశ్వత ప్రహేళిక...

సెప్టెంబర్ మాసంలో ఒకానొక రోజున మార్టిన్ పోర్డ్ కూతురు కారొలైన్, సిడ్నీ ధామ్సన్‌ని పెళ్లాడింది.

సిడ్నీ టీ ప్లాంటర్. డార్జిలింగ్ దగ్గర్లో అతడికి పూర్వీకుల నుంచి సంక్రమించిన టీ గార్డెన్స్ వున్నాయి. భాగ్యవంతుడని వినికిడి. అతడి తండ్రి, తాత కూడా టీ ప్లాంటర్స్... ప్లాంటేషన్ ఓనర్స్... ధామ్సన్ టీ ఎస్టేట్స్‌కి సుదీర్ఘమైన చరిత్ర వుంది.

సిడ్నీ తాత ధామ్సన్ ఇండియాలో కాలుపెట్టి టీ వ్యాపారం మొదలు పెట్టిన రోజుల్లో మిగిలిన ఆంగ్లేయుల కమ్యూనిటీ వారిని 'బాక్స్ వాలాలు' అని వేళాకోళం చేసేది. వ్యాపారం చేస్తూ ఏవో వస్తువులని అమ్ముకుని డబ్బు సంపాదించే వర్తకులందరూ



'బాక్స్ వాలాలే!' వారికి ఇంగ్లీష్ క్లబ్స్‌లో మెంబర్‌షిప్ రావడం దుర్లభం... ఎంత డబ్బు సంపాదించినా వారికి ఇంగ్లీష్ కమ్యూనిటీలో స్థానం లేదు. క్లబ్ మెంబర్‌షిప్ రావడం వారికి దుర్లభం. ఇండియాలో వున్న ఆంగ్లేయులకి స్నాబిష్ విలువలు స్వతహాగా కొన్ని సంక్రమించినవి. మిగిలినవి ఇండియన్ చరిత్రలో, సమాజంలో ఊడలు పాతుకుని వున్న కుల ప్రాతిపదికకి సమాంతరంగా రూపొందిన దుష్ట సంప్రదాయాలు... భయానక విలువలు... ఈ దేశాన్ని, ప్రజల్ని శాశ్వతంగా ముక్కలు వేయడానికి సహాయపడే సామాజిక మ్మాత్రాలు. డివైడింగ్ వాల్స్!

సిడ్నీ, కారొలైన్ వివాహానికి మిత్రులంతా అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఆంగ్లేయుల సమాజంలోని ముఖ్యులు అన్ని వూళ్ల నుండి వచ్చారు. జడ్జీలు, సీనియర్, జూనియర్ ఐ.సి.ఎస్. ఆఫీసర్లు, ప్లాంటర్స్, పోలీస్ ఆఫీసర్లు, మిలిటరీ, ఫారెస్ట్ ఆఫీసర్లు, ప్రీస్టులు... అందరూ వచ్చారు. చర్చి తతంగం పూర్తి అవగానే పార్టీ మొదలైంది.

మార్టిన్ పోర్డ్ బంగళా రామాపూర్ ఊరి బయట ఇరవై ఎకరాల కాంపౌండ్‌లో వుంది.లాన్స్ మీద ఏర్పాటు చేసిన పార్టీకి ఓ బాండ్‌ని పిలిపించారు. డాన్స్ ట్యూన్స్‌కి జంటలు నాట్యం చేశారు.

లేడీస్ ఖరీదైన గోనులు ధరించారు. కొందరు పారిస్ నుండి తెప్పించిన షిక్ డిజైన్ గోనులు వేసుకుని వున్నారు.వాటికి తగిన విలువైన ఆభరణాలు ధరించారు.వారి బ్లాండ్ జుట్టు, రెడ్ హెయిర్, బ్రునెట్స్ బ్లాక్ హెయిర్... రకరకాలుగా అలంకరించుకున్నారు. కొందరు బాబ్‌డ్ హెయిర్‌తో సింపుల్‌గా ఎలెగెంట్‌గా వున్నారు. మగవాళ్లు టక్సెడోలు వేసుకుని, వైట్ టై లు కట్టుకుని వున్నారు. బటన్‌హోల్స్‌లో రెడ్‌రోజ్ బడ్స్ పెట్టుకుని వున్నారు.

ఇండియన్ బట్లర్లు గ్లాసులతో నిండిన ట్రేలతో హడావిడిగా తిరుగుతున్నారు. ట్రేలలో షాంపేన్, వైట్‌వైన్, రెడ్‌వైన్, షెర్రీ, క్లారెట్, జిమ్‌లెట్స్, పెద్ద మగ్స్‌లో బీర్ వున్నాయి.

మిగిలిన ట్రేలలో తినుబండారాలు వున్నాయి. చికెన్ లెగ్స్, వేపిన రొయ్యలు... బాయిల్డ్ చేపలు... సాస్‌తో... లాంబ్ చాప్స్... రకరకాల వెజిటబుల్ శాండ్విచెస్... కుకుంబర్... జున్ను... సాలడ్స్... ఎన్నో రకాల స్వీట్స్... పేస్ట్రీలు... కేక్స్... ఐస్‌వేసిన కూల్‌డ్రింక్స్... పిల్లలు స్వీట్స్ తింటూ కూల్ డ్రింక్స్... లెమొనేడ్... తాగుతూ కోలాహలంగా తిరుగుతున్నారు.

అంతా హడావుడిగా వుంది. అందరూ పార్టీని ఎంజాయ్ చేస్తున్నారు.

కారొలైన్ వైట్ మస్లిన్ వెడ్డింగ్ గౌనులో మెరిసిపోతున్నది. ఆమెకి సిడ్నీ బహుమతిగా ఇచ్చిన వజ్రాల వుంగరం వేలి మీద మెరుస్తున్నది. సన్నటి గోల్డ్ చెయిన్ ఆమె తెల్లని మెడని సున్నితంగా కౌగలించుకుని అందాలు చిందుతోంది. ఇంగ్లీష్ గులాబీ లాంటిది కారొలైన్ శరీర ఛాయ. ఆమె చుట్టూ స్నేహితురాళ్లు మూగి వున్నారు. కారొలైన్ నవ్వినప్పుడు సూర్యకాంతిలో ఆమె పలువరస ముత్యాల్లా మెరిశాయి. డింపుల్స్ వున్న ఆమె బుగ్గలు ఆరోగ్యంతో మిసమిసలాడుతున్నాయి. బంగారు రంగు బ్లాండ్ జుట్టు ఆమె ముఖాన్ని బంగారు మేఘంలో చుట్టుముట్టినట్టుగా అద్భుతంగా వుంది.

జంట అందచందాలుని అందరూ మెచ్చుకున్నారు. సిడ్నీ ధామ్సన్ నల్లటి జుట్టుతో, నీలిరంగు కళ్లతో ఎత్తుగా హేండ్‌సమ్‌గా వున్నాడు. అతడి స్నేహితులు ఇన్నాళ్లూ అతడితో

కలిసి రాత్రుళ్ల పేకాడటం, విస్కీ తాగడం వంటి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. అతడి రాత్రి కార్యక్రమాల్లో ఇక నుండి వచ్చే మార్పుల మీద వాళ్ల జోక్‌లు వేస్తున్నారు. సిడ్నీ సరదాగా నవ్వుతున్నాడు.

హనీమూన్ సిమ్లాలో ఏర్పాటు చేయబడింది. అక్కడ సెవాయ్ హోటల్‌లో రిజర్వేషన్ చేశారు.

పార్టీ మంచి మజాగా సాగుతుండగా ఏదో కలకలం బయలుదేరింది. అందరూ ఆ శబ్దం వస్తున్న దిశగా చూశారు. సంభాషణలు మధ్యలో ఆగిపోయాయి.

నాలుగు తెల్లగుర్రాలు పూన్చికట్టిన గుర్రపు బగ్గీ పార్టీ జరుగుతున్న స్థలానికి వచ్చింది. యూనిఫామ్‌లో వుండి బండివాడు బగ్గీని మెల్లిగా ఆపాడు. ఆ బగ్గీకి కవర్ వేసిన పెట్టే వుంది. బంగారు మలామా పూసినట్టుగా బగ్గీ ఎండలో మెరుస్తోంది.

ఎవరో అన్నారు.

'మహారాజా!'

గుసగుసలు అంతటా పరుచుకున్నాయి. అన్ని తలలూ అటువేపు తిరిగాయి.

బండివాడు దిగి వెల్వెట్ పరదాలు తీశాడు. అందులో నుంచి దేవిపూర్ మహారాజా దిగ్విజయ్‌సింగ్ క్రిందకు దిగాడు. చిరునవ్వుతో చుట్టూ చూశాడు. మహారాజా యువకుడు ముప్పై ఏళ్లలోపుని వయసు. ఎత్తుగా, అందంగా వున్నాడు. అతడి గోధుమ రంగు శరీరం, కోటేరు లాంటి ముక్కు, చిలిపితనంతో మెరిసే నల్లటి పెద్దకళ్లు... మిరుమిట్లు గొలుపుతున్న బంగారు జరీ కుర్తా, పైజమా వేసుకుని వున్నాడు. అతడి తలమీద తరతరాల వంశీకులు ధరించే సిక్కు పాగా వుంది. అందులో వజ్రాలు పొదిగిన ఆభరణాలున్నాయి. అతడి మెడలో ఓ ఆరువరసల ముత్యాల హారం వుంది. ఒక్కో ముత్యం ఓ గువ్వపిట్ట గుడ్డు సైజులో వుంది. *This is the most famous pearl necklace of Devipur!*

తెరమళ్లీ తొలగింది. బండిలో నుంచి మహారాణి దిగింది. బంగారం, వెండి, ఎరుపు, నముపు కలగలుపుగా నేసిన బంగారు జరీ చీరలో ఆమె మునిగిపోయి వుంది. కొంగు తలమీద మేలిముసుగుగా వేసుకుంది. ఆమె చేతులకి వజ్రాలు పొదిగిన గాజులు ఎన్నో వరుసల్లోవున్నాయి. వయ్యారంగా హంసలా నడుస్తుంటే కాలికి వున్న అందెలు మనోజ్ఞంగా శబ్దాలు చేశాయి.

ఇంగ్లీషు వాళ్ల కళ్లకి చెవులకీ విందు చేసిన ఓరియంటల్ స్ప్లెండర్ ఆ క్షణం మాయలా ఆవరించింది. ఇది ఇండియా... అందరూ కనీ వినీ వున్న భాగ్య సంపదకి ప్రతీకలు ఈ రాజ దంపతులు.

మార్టిన్ హోర్డ్ అతడి భార్య లిజీ హోర్డ్ లాన్‌ని అడ్డంగా గబగబా నడిచి రాజ దంపతులకు కృతజ్ఞతతో ఆహ్వానం పలికారు.

రాజదంపతులు ఇలావస్తారని వారు వూహించలేదు.

బాండ్ వాయించడం ఆపేశారు.

అంతా నిశ్శబ్దం.

"గుడ్ మార్నింగ్ మార్టిన్. గుడ్ మార్నింగ్ మిసెస్ హోర్డ్" యువ మహారాజా ఆప్యాయంగా నవ్వుతూ అన్నాడు. అతడిది ఈటన్... ఆక్స్‌ఫర్డ్ ఉచ్చారణ...

"గుడ్ మార్నింగ్ యువర్ ఎక్సెలెన్సీ" అన్నారు హోర్డ్ దంపతులు.

"నా భార్య జయ" పరిచయం చేశాడు మహారాజా.

"గుడ్ మార్నింగ్ మేడమ్"

"నమస్తే" అంది మహారాణి

ఆమె చేతులు జోడించినప్పుడు గాజులు గలగలలాడాయి. పైకెత్తిన ఆమె తల ముసుగు కింద నుంచి లీలా మాత్రంగా కనిపించింది. అందమైన ముఖం... విప్పారిన పెద్ద కళ్ళు కాటుక పెట్టి వున్నాయి. ఎర్రటి పెదవులు. ముక్కుకి వజ్రాలు పొదిగిన పుడక. నుదుట జ్యోతిలాంటి పెద్ద కుంకుమ బొట్టు.

మహారాజా, రాణీలను నూతన దంపతులకు పరిచయం చేశారు.


మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు

పరిశ్రమలు పెంచండి! నిరుద్యోగాన్ని తగ్గించండి!!

నాణ్యమైన "అన్నపూర్ణ" బ్రాండ్
లేత్, వెల్డింగ్, డ్రిల్లింగ్
మరియు
వుడ్ వర్కింగ్ మెషినరీ
కొరకు
సంప్రదించండి!





EXPRESS

శ్రీ అన్నపూర్ణ మెషినరీ కార్పొరేషన్
నెహ్రూ రోడ్, తారాపేట, విజయవాడ.1.

"కంగ్రాచ్యులేషన్. విష్ యు ఎ హేపీ మారీడ్ లైఫ్" అన్నాడు మహారాజా. సిడ్నీతో కరచాలనం చేశాడు ఆనందంతో.

పెళ్ళికూతురు నవ్వుతూ నమస్కరించింది.

మహారాజా వెనక్కి తిరిగాడు.

మేజిక్‌లాగా ఓ సర్వెంట్ బంగారు పళ్ళెం మీద ఎర్రటి వెల్వెట్ గుడ్డ మీద వున్న పెట్టెను మహారాజ వారి దగ్గరకు తెచ్చాడు. అది నగలు పెట్టుకునే పెట్టెలా వుంది. మహారాణి తన మృదువైన అందాల చేతులతో ఆ పెట్టెను విప్పి అందులో నీలిరంగు వెల్వెట్ మీద రంగులీనుతున్న ఓ అద్భుతమైన వజ్రాల నెక్లెస్ బయటకు తీసింది.

చూస్తున్న వాళ్ళందరూ ఉత్సుకతతో ఉద్వేగంతో మాటరాని వాళ్ళయారు. ఆ నెక్లెస్ చూసేసరికి వారికి కళ్ళు పెద్దవయ్యాయి.

వాళ్ళ జన్మలో అలాంటి అపురూపమైన వస్తువును వారు చూసి వుండరు. సూర్య కాంతితో వజ్రాలు, పచ్చలూ, కెంపులూ, కళ్ళు చెదిరిలే మెరుస్తున్నాయి. ఏడు వరసలలో పొదిగిన అమూల్య వజ్రాలతో నిండిన హారం అది.

మహారాణి నెక్లెస్‌ని పైకెత్తి పెళ్ళికూతురి తెల్లటి మెడలో అలంకరించింది. కారొలైన్‌కి నోట మాట రాలేదు. ఏం చేయాలో తోచక తల్లిదండ్రుల వంకా; భర్త వంకా అసహాయంగా చూసింది. తాత్కాలికంగా బొంగురు పోయిన గొంతుకతో 'థాంక్స్' అని చిరునవ్వు నవ్వింది. చేతులతో మెడని తడుముకుంది. ఇదంతా కలా నిజమా అన్నాట్టుగా.

యస్ యస్ ఇదంతా నిజమే!!

మహారాజా పెళ్ళికూతురి వంకకు చూసి ఆదరంగా చిరునవ్వు నవ్వాడు. మార్టిన్ హోర్డీతో కరచాలనం చేసి బగ్గీ దగ్గరకు వెళ్ళిపోయాడు. మహారాణి అతడిని అనుసరించింది.

అక్కడ వున్న అందరికీ నమస్కరించి మహారాణి బగ్గీలోనికి ఎక్కి కూచుంది. మహారాజా అందరికీ వేడికోలుగా చేయినూపి ఎక్కి కూచున్నాడు. పెట్టె తలుపులు మూసుకున్నాయి.

బగ్గీ కదిలి వెళ్ళిపోయింది.

బాండ్ "హీ ఈజె జాలీగుడ్ ఫెలో" వాయించడం మొదలు పెట్టింది.

అందరూ ఉలికిపాటుతో మామూలు ప్రపంచంలోనికివచ్చారు. అంతకు ముందు జరిగిన సంఘటన కలలా... వారి మనసుల్లో మెదిలింది.

పార్టీలో మళ్ళీ చైతన్యం వచ్చింది సంభాషణలు మొదలయ్యాయి. కాని ఇంతకు ముందున్న ఉత్సాహం లేదు. అందరి మనస్సుల్లో ఆలోచనలు.

అందరూ అపురూపమైన ఆ నెక్లెస్ గురించే మాట్లాడుతున్నారు.

ఆ నగ ఖరీదు ఎంత వుంటుంది?

"మై గుడ్‌నెస్!"

"వజ్రాలే వుంటాయి కొన్ని వేలు విలువ?"

"వేలా? డోంట్ బి సిల్లీ! లక్షల్లో వుండొచ్చని నేననుకుంటున్నాను."

"ఆ ఎమరాల్డ్ ఖరీదు ఎంత వుంటుందో చెప్పగలవా?"

"నేనా? భలేదానివే మార్గరెట్! శాప్ జీతంతో డయిమండ్స్ ఎమరాల్డ్స్ ఎక్కడ నుంచి వస్తాయి నాకు?"

"లక్కీ గర్ల్ కారొలైన్"

"యస్ వెరీ లక్కీ"

మాటల్లో మెచ్చుదల... అసూయ... అసహాయత...

ఎలాగో పార్టీ అయిపోయింది.

ఆ రాత్రి భోజనాలయాక మార్టిన్ హార్డ్ భార్య ఎలిజిబెత్‌తో అన్నాడు.

"లిజ్... మనం ఓ విషయాన్ని చర్చించాలి.

"డార్లింగ్. హేవ్ ఎ హార్ట్! నేను అలసి పోయివున్నాను."

"నాకు తెలుసు డియర్ కాని ఇది చాలా ముఖ్యం."

"మార్టిన్ ఆ విషయమేదో తెల్లవారేదాకా ఆగలేరా?" అంది ఆవలిస్తూ. అలసటతో ఆమె కళ్ళు మూతపడుతున్నాయి. అంతకు ముందు రెండు రోజుల నుంచీ ఆమెకి సరైన నిద్రలేదు.

"డార్లింగ్. మనం మాట్లాడాల్సింది కారొలైన్‌కి వచ్చిన నెక్లెస్ గురించి."

లిజ్జీ టక్కున లేచి కూచుంది.

"ఏమిటి మాట్లాడేది? కారొలైన్ ఎంతో అదృష్టవంతురాలు నాకు తెలుసు. ఆ గౌనులో ఎంత అందంగా వుంది మన కారొలైన్! ఆ నెక్లెస్ పెట్టుకుని నిజంగా మెరిసిపోయింది నా డార్లింగ్ కారొలైన్" అంది గర్వంగా.

# నాకే ఇల్లూ లేదు

ప్రతి ఇల్లూ శాశ్వతంగా లంగరేసిన పడవలా వున్నది
అక్కడే పాతుకుపోయి, అక్కడే దిగబడిపోయి
రెక్కలు తెగిన ద్వీప విహంగంలా వున్నది
కదుల్తూ మెదుల్తూ అలల్తున్న సముద్రాన్ని చూసి
చలన చంచలన ప్రవాహ ప్రజ్వలనం తానే అనుకుంటున్నది.

ఇల్లు పొద్దెక్కదు
పొద్దెక్కని మనిషికి కాళ్ల కింద [illegible] చెక్క స్పర్శ తెలీదు

[illegible] దూరాన ఆకాశంలో విహరిస్తున్న మబ్బుల [illegible]
మబ్బుల కవిత్వాన్ని మనసారా చదువుతున్న మట్టిబిడ్డల [illegible]
[illegible]రేకంతో మూగ నేలకు మాటలు నేర్పుతున్న నాగలికర్రు
నాగలికర్రుతో ఓనమాలు దిద్దుకున్న మానవ నాగరికత
[illegible] ప్రవాస హృదయానికి అర్థం కావు

ప్రతి ఇల్లూ ఎమర్జెన్సీ విధించిన భారతదేశంలా వున్నది
దగ్గరగా వుంటున నాలుగు దూరాలతో
కర్ఫ్యూలతో, నిషేధాజ్ఞలతో
శాశ్వత ఖైదీలను మోస్తున్న ముసలి జైలులా వున్నది

ప్రతి ఇల్లూ పొగతాగుతున్న బుడ్డీ దీపంలా వున్నది
నిప్పు దాటని చిటికెడు వెలుగులో
[illegible]లని కాంతి రజనుతో
ప్రపంచంలోకి వలసపోతున్న గుడ్డి గాజుముక్కలా వున్నది
[illegible]మవుతున్న ప్రతిబింబాలను చూసి
[illegible] జీవిస్తున్నదీ తానేనని భ్రమపడుతున్నది

ఇల్లు పొద్దెక్కదు
పొద్దెక్కని మనిషి ప్రాచీ రేఖ అద్భుతాన్ని చూడలేదు

[illegible] కెరటాలు కొడుతున్న [illegible]
[illegible] వేటకి పొదిగిన పగడాల నగలు
పగటి నుదుట జీవితమై మెరుస్తున్న స్వేదబిందువు
స్వేదబిందువుతో దప్పిక తీర్చుకున్న మానవ [illegible]
అతడి పొద్దుపోయిన కన్నుల్లో ఉదయించదు.

—త్రిపురనేని శ్రీనివాస్

పుస్తకాలకోసమైతే-హలో!
న్యూ స్టూడెంట్ బుక్ సెంటర్‌కే చలో!



| | | |
|---|---|---|
| పిల్లలకు ఆటలు-పాటలు | —ఎన్. మంగాదేవి | 25-00 |
| క్విజ్ | —పాతూరి విజయకుమార్ | 14-00 |
| ఉదయశ్రీ | —జంధ్యాల పాపయ్య శాస్త్రి | 16-00 |
| కరుణశ్రీ | ,, ,, | 12-00 |
| విజయశ్రీ | ,, ,, | 10-00 |
| అమర్ ఖయ్యాం | ,, ,, | 16-00 |
| అరుణ కిరణాలు | ,, ,, | 12-00 |
| కరుణామయి | ,, ,, | 10-00 |
| తెలుగుబాల | ,, ,, | 5-00 |
| తెలుగువెలుగు శతం | —పురాణం సుబ్రహ్మణ్యశర్మ | 75-00 |
| సూర్యనేత్రం | —డా. సి. ఆనందరామం | 20-00 |
| ఆడదానికి మరో పేరు | ,, ,, | 12-00 |

PHONES : Shop : 33332
Resi : 33335

న్యూ స్టూడెంట్ బుక్ సెంటర్
అరండల్‌పేట-మెయిన్ రోడ్,
గుంటూరు-2

"నీ మాట నిజమే డార్లింగ్. నా మాట జాగ్రత్తగా విను. ఆ నెక్లెస్ కాల్లైస్ వుంచుకోవడానికి వీల్లేదు."

లిజ్జీకి నిద్ర యెగిరిపోయింది.

"ఎందుకని?"

"ఎందుకంటే కొత్త రూల్స్ వచ్చాయి డార్లింగ్"

"ఏ కొత్త రూల్స్! నా కూతురికి మహారాజా వారిచ్చిన నెక్లెస్ పెట్టుకోవడానికి వీల్లేదని రూల్ పాస్ చేశారా మీరందరూ కలిసి" అని గట్టిగా అరిచింది లిజ్జీ హార్డ్.

"ప్లీజ్ డాలింగ్. కామ్‌గా నేను చెప్పే మాట విను. గవర్నర్ జనరల్ ఆఫీసు నుంచి కొత్త రూల్స్ ఈ మధ్యనే వచ్చాయి. ఎవరి వద్ద నుంచీ మేము బహుమతులు తీసుకో రాదు. నీకు తెలుసు డార్లింగ్. ఇంగ్లీషు వాళ్ళు ఎందరో లంచగొండులుగా మారి రకరకాలుగా విపరీతంగా డబ్బు సంపాదిస్తున్నారు. ఇంగ్లండ్ పోయాక పెద్ద ఎస్టేట్స్ కొనుక్కోవాలనీ, హాయిగా నవాబుల్లాగా దర్జాగా బ్రతకాలనీ... ఈ మధ్య లంచగొండి తనం బాగా ముదిరిపోయింది. ఇవన్నీ దృష్టిలో వుంచుకుని గవర్నమెంట్ కొత్త రూల్స్ రూపొందించారు. ఆ రూల్స్‌ని పాటిస్తే ఎవరి వద్ద నుంచి మనం బహుమతులు తీసుకోకూడదు."

"ఏమిటి కొత్త రూల్స్ మార్టిన్?" అంది లిజ్జీ అసహనంతో. ఈ రూల్సేవో నా కూతురు పెళ్లి సమయంలోనే ఎందుకు పాస్‌చేయాలి? దానికి ఎవరో మంచి హృదయం మన మీద అభిమానం వున్న మహారాజు ప్రెజెంట్ ఇస్తే ఆ పిల్ల ఆ నగని ఎందుకు వుంచుకోకూడదు? ఇది అన్యాయం మార్టిన్"

ఆమె పరిస్థితిని అర్థం చేసుకుని సహనంతో అన్నాడు మార్టిన్ హార్డ్.

"విషయం అర్థం చేసుకో లిజ్జీ. నీవనుకున్నట్టుగా కాదు జరిగింది. ఈ రూల్స్ ఆచరణలో పెట్టి ఇప్పటికే కొద్ది నెలలయింది. లంచగొండితనం ఇంకా మామూలుగా సాగిపోతూనే వుంది. అలసిపోయినట్టున్నావు నీకు ఓ చిన్న బ్రాంజీ తెచ్చిపెట్టనా?"

"నో థాంక్స్ మార్టిన్ ఓ గ్లాస్ నీళ్ళు తెచ్చిపెట్టు ప్లీజ్"

మార్టిన్ ఓ గ్లాసు చల్లటి నీరు లిజ్జీకి ఇచ్చి తాను సిగార్ వెలిగించాడు.

అప్పుడు చెప్పాడు.

"మై డార్లింగ్ లిజ్జీ. ఈ దేశంలో వున్న సివిల్ సర్వెంట్స్‌లో అంతులేని అవినీతి వుంది. సిగ్గులేకుండా అత్యాశతో మాలో చాలా మంది ఎడాపెడా లంచాలు తీసుకుంటు న్నారు. ఎన్నో రకాల బహుమతులు తీసుకుని ఇచ్చిన వ్యక్తులకు అన్యాయంగా సహాయం చేస్తున్నారు. మనతో వున్న ఇతర ఆఫీసర్స్ వద్ద ఏ పని చేయించుకోవాలన్న చాలా ఈజీ తెలుసా? ప్రతి మనిషికీ కనీస అవసరాలకి మించిన డబ్బు ఖర్చు పెట్టే అలవాట్లున్నాయి. గ్రీడ్... తర్వాత అత్యాశ వుంది. ఒక తరంలో విపరీతంగా సంపాదించి తరతరాల దారిద్ర్యాన్ని పారదోలుకుని డ్యూకులు, డచెస్‌లు, లార్డులు అయిపోవాలని వారికి ఆకాంక్ష. రాబర్ట్‌క్లైవ్ క్లర్క్‌గా వుండి బాగా సంపాదించి లార్డ్ క్లైవ్ అయిన విషయం నీకు గుర్తుంది. వారెన్ హేస్టింగ్స్ వుండనే వున్నాడు. ఇంకా ఇలాంటి ఉదాహరణలు, ఎన్నో వున్నాయి. బ్రిటిష్ రాజ్‌లో హీనయుగం ప్రారంభమయిందని కొందరి వూహ. ఆశా పరులు, అవినీతితో ఆంగ్ల న్యాయాన్ని అమ్మేస్తున్నారు. రకరకాల బహుమతులు పుచ్చుకుంటున్నారు. అన్యాయపు నిర్ణయాలు చేస్తూ న్యాయ వ్యవస్థకి తీరని హాని చేస్తున్నారు. మన ఆఫీసర్లలో చాలా మందికి తెలుసు ఏ నిర్ణయం విలువ ఎంతో. ఇది భయంకరంగా పాకిపోతోంది. జూనియర్ ఆఫీసర్లు, కొత్తగా ఇంగ్లండ్ నుంచి వచ్చిన వారు కూడా సర్వీస్‌లో చేరిన కొద్ది రోజుల్లోనే ప్రలోభాలకి లోనై అవినీతి బురదలో పడి పోతున్నారు."

లిజ్జీకి ఈ సుదీర్ఘోపన్యాసం నచ్చినట్టు లేదు.

"మార్టిన్! ఇదంతా నాకు ఎందుకు చెబుతున్నావు. వాళ్ళు వీళ్ళు లంచాలు పుచ్చుకుంటే మనకేం సంబంధం? నువ్వు లంచగొండివి కావు. మన సంపాదనతో మనం బ్రతుకుతున్నాం. నీవు లంచగొండివి అయితే మన జీవితాలు ఇంకా హాయిగా వుండేవి. నాకు అప్పుడప్పుడు అనిపిస్తుంది. నీవు మరి కొంచెం ఎక్కువ డబ్బు సంపాదిస్తే బావుండునని, జీవిత కాలమంతా జాగ్రత్తగా పొదుపుగా ప్రతి పెన్నీని పదిసార్లు ఆలోచించి ఖర్చుపెడుతుంటే నాకు విసుగెత్తుతున్నది. డబ్బు కాస్త ఎక్కువ వుంటే నేను కూడా మంచి మంచి గౌనులు వేసుకుని ప్రతి రోజు క్లబ్‌లో రమ్మీ ఆడితే బావుంటుంది. ఆ అవకాశం మనకి ఎల్లాగూ లేదు. ప్రతిదీ నాలుగుసార్లు ఆలోచించి బ్రతుకుతున్నాం. మనకా ఈ రూల్స్?"

"అవును మనకే. ఏం చేద్దాం మనం?" అడిగాడు మార్టిన్.




"మార్టిన్ డార్లింగ్. నువ్వు లంచగొండివి అయినా బావుణ్ను. నేను హాయిగా వుండేదాన్ని" అంది బిట్టర్‌గా నిట్టూరుస్తూ.

మార్టిన్ హోర్డ్ నవ్వాడు. నవ్వి లిజ్జీని ముద్దు పెట్టుకున్నాడు.

"ఓ లిజ్జీ! లిజ్జీ! అలవాట్లు మారవు. మనుషులు మారరు. నాలాంటి వాళ్ళు అంత తేలికగా మారలేదు. బహుశా నాలో ఏదో తప్పు వుండి వుండాలి. ఈ రంగులు.. ఈ ఉద్దేశాలు.. ఆశయాలు.. మారవు. మార్చుకునే శౌక్యం నాకు లేదు. అవసరం వున్నదని నేననుకోవడం లేదు. బహుశా నా పెంపకంలో ఏదో తప్పు వుండి వుండాలి. ఈ విలువలు నాకు సంక్రమించి మీ అందరి జీవితాలనీ ఎఫెక్ట్ చేస్తున్నాయి. జీతాన్ని మించి ఏమైనా తీసుకోవడానికి నా మనసు అంగీకరించదు. ఈ కొత్త రూల్స్ ప్రకారం ఆఫీసర్లు పళ్ళూ, పూలూ మించి ఏమీ తీసుకోరాదు. ఒకవేళ ఎవరైనా విలువైన బహుమతులు ఇస్తే వాటి విలువ డబ్బు వైస్రాయి ఆఫీసులో జమ చేయగలిగితే ఆ వస్తువుని వారు తమవద్ద వుంచుకోవచ్చు. ఆ విలువని డబ్బు రూపేణా కట్టలేకపోతే ఆ వస్తువుని వైస్రాయి ఆఫీసులో జమ చేయాలి."

"ఈ రూల్‌తో అవినీతి ఆగుతుందనా ప్రభుత్వ ఉద్దేశం" ఆమె ప్రశ్నలో వ్యంగ్యం వుంది. చిరాకు వుంది.

స్టుపిడ్ రూల్స్! స్టుపిడ్ పీపుల్ అనుకుంది లిజ్జీహోర్డ్.

"ఆగకపోవచ్చు. కాని, తగ్గుతుందేమోనన్నది ప్రభుత్వ వుద్దేశం."

"అయితే ఇప్పుడేం చేయాలి మనం?"

"ఏమీలేదు. మనం ఈ నెక్లెస్‌ని కారొలైన్ దగ్గర వుండాలి అనుకుంటే దాని ఖరీదు వైస్రాయి ఆఫీసుకి మనం కట్టాలి" తాపీగా అన్నాడు మార్టిన్.

అతడి శాంత ప్రవర్తనకి లిజ్జీకి ఒళ్ళు మండింది.

"సిల్లీగా మాట్లాడకు మార్టిన్! అంత ఖరీదు మనం ఎట్లా కట్టగలం? నీ జీతంతో బతకడమే అంతంత మాత్రం. మనం పొదుపు చేసిన రెండు వేల పౌనులు ఈ హారం కొనడానికి ఏ మూలకొస్తాయి?"

ఆమె కళ్ళల్లో విషాదచ్ఛాయలు కమ్ముకున్నాయి.

నిజం అర్థమౌతోంది ఆమెకి మెల్లగా.

"పూర్ కారొలైన్! ఎంతో నిరాశకి లోనవుతుంది పిచ్చిపిల్ల. లిజ్జీ గుండె బరువెక్కింది బాధతో. తన ఒక్క కూతురికి ఇంత అన్యాయం జరుగుతోంది. ఆ నగ తీసుకుంటే కారొలైన్ ఎంతో మనోవ్యథకి లోనవుతుందని తల్లికి తెలుసు. ఎవరేం చేయగలరు?

"అయితే, ఇప్పుడేం చేయాలి మార్టిన్."

"నాకూ తెలియదు లిజ్జీ. కారొలైన్ ఎలా ఫీలవుతుందో నేను కూడా వూహించగలను. కాని, నీవు ఓ విషయం ఆలోచించావా?"

"ఏమిటది?"

"ఆ నగ మన దగ్గర వుంచుకోవడానికి అవకాశం లేదని తెలిస్తే మన స్నేహితులు చాలా మంది ఎంతో ఆనందిస్తారని?"

లిజ్జీ నవ్వింది. ఆ నవ్వులో బిట్టర్‌నెస్ లేదు. నిజం తెలిశాక తేలికపడ్డ హృదయంతో నవ్విన నవ్వది.

"నిజమే మార్టిన్. మేరియన్ రాబర్ట్స్ ఎలా ప్రవర్తించిందో తెలుసా? అసూయతో చచ్చిపోతుందేమోననుకున్నాం. ఇతర లేడీస్ కూడా అదో రకపు చూపులు చూశారు. అందులోని ఈర్ష్య స్పష్టంగా బయటపడుతోంది. వాళ్ళ కళ్ళల్లో అసూయ వుంది. నీవన్నట్లుగా వాళ్ళు చాలా సంతోషిస్తారు."

వైస్రాయి ఆఫీసుకి జమ చేసేముందు మనం ఓ పని చేద్దాం. ఓ గోల్డ్‌స్మిత్‌ని పిలిపించి ఈ వస్తువు విలువ కట్టిద్దాం. దాని అసలు విలువ తెలిశాక ఏం చేయవలసిందీ ఆలోచిద్దాం. మనకి నిజంగా అందుబాటులో లేకుండా దాని విలువ లక్షల పౌనులలో వుంటే దానిని వైస్రాయి ఆఫీసుకి పంపేద్దాం. ఆపైన దాని విషయం మరిచిపోదాం. కాని, ముందుగా మనకి దాని విలువ తెలియాలి. ఏమంటావు?"

లిజ్జీ ఏమీ మాట్లాడలేదు. పరధ్యానంగా ఆలోచనలో వుంది. మళ్ళీ అడిగాడు మార్టిన్.

"ఏమంటావ్ లిజ్జీ?"

నువ్వు చెప్పేది కరెక్ట్ మార్టిన్. నెక్లెస్ విలువ మిలియన్ పౌండ్ల పైనే వుంటుందని నా నమ్మకం. అంత డబ్బు మనం ఎలాగూ తేలేం. వైస్రాయి ఆఫీసుకి జమ చేయక తప్పదు.

ఆ పరిస్థితిలోని అసంబద్ధత వారికి నవ్వు తెప్పించింది. ఇద్దరూ విరగబడి నవ్వారు. అబ్సర్డ్ సిట్యుయేషన్ అది. వెనక దిళ్ళమీదకు వాలి నవ్వింది లిజ్జీహోర్డ్. అంతకు ముందున్న టెన్షన్ లేదు గదిలో.

హాయిగా నిద్రపోయారు దంపతులు.

మర్నాడు కంసాలికి కబురుపెట్టారు.

అతడి చేతిలో నెక్లెస్ వుంచి అతడి వంకకే కన్నార్పకుండా చూస్తూ వుండిపోయారు హోర్డ్ దంపతులు.

అతడు పైకి, క్రిందికీ— ఇటు, అటు త్రిప్పి చూశాడు. కాసేపు గీకి చూశాడు. రాళ్ళని సూర్యకాంతి ఎదురుగా పెట్టి చూశాడు. జాగ్రత్తగా పరిశీలించి చూశాడు. అన్ని రకాల కోణాల నుంచి త్రిప్పి త్రిప్పి చూశాడు.

హోర్డ్ దంపతులు వూపిరి పీల్చకుండా చూశారు.

చివరికి గోల్డ్‌స్మిత్ వారి వంకకి చూసి బోసి నోటితో చిరునవ్వు నవ్వాడు.

"ఏమంటావ్? క్యా బోల్‌తాహై" అన్నాడు మార్టిన్.

గొంతు సవరించుకుని అటూ ఇటూ చూసి వృద్ధుడు అన్నాడు.

"సాహెబ్! మిమ్మల్నెవరో మోసంచేశారు" అని ముసిముసి నవ్వులు నవ్వాడు. ఆదేదో మాంచి తమాషా పని జరిగినట్లుగా.

హోర్డ్ దంపతులకి ఈ మాటలు ఏమంత హాస్యంగా అనిపించలేదు.

"దాని ఖరీదు ఎంత వుంటుందంటావు?" అసహనంతో అడిగాడు మార్టిన్.

వృద్ధుడు మళ్ళీ నవ్వాడు. ఈ జోకేదో అతడికి బాగా నచ్చినట్లుగా వుంది. నవ్వకపోతే వాళ్ళ ఖర్మ. తనదేం పోయింది. అనుకున్నాడు గోల్డ్‌స్మిత్.

"అవు" అన్నాడు మార్టిన్ కటువుగా. "ఏమీ చెప్పకుండా ఏమిటా వెర్రి నవ్వు? దీని ఖరీదెంతో చెప్పు. మేము మోసపోవడమేమిటి?"

ఈ మాటలు విన్నాక వృద్ధుడు నవ్వు మానేసి సడెన్‌గా సీరియస్ అయిపోయాడు. నెమ్మదిగా అన్నాడు.

"సాహెబ్ ఈ వస్తువు ఖరీదు నూట యాభై రూపాయిలు మాత్రమే."

మార్టిన్ దంపతులు వాళ్ళ చెవులని నమ్మలేకపోయారు.

ఈ పెద్దమనిషికి పిచ్చెక్కిందా ఏం అనుకున్నారు మొదట.



# ఇంత - అంత

తిక్కల రాజాగారు కుక్కల్ని వెంటబెట్టుకుని బజారు బయల్దేరారు. రాజాగారి అంతరంగికుడు భద్రం కూడా వెంటనే వున్నాడు.

మార్కెట్ దగ్గరకొచ్చేటప్పటికి, ముక్కుపుటాలెగరేస్తూ, ముప్పన్నె గుర్రం ఆగిపోయింది.

"భద్రం! ఏమిటయ్యా ఏం జరిగింది?"

"చిత్తం! మహాప్రభో! గుర్రం ఆగిపోయిందండి."

"ఎందుకని?"

"ముక్కులు భరించలేని వాసనచేత ప్రభూ" ముక్కు మూసుకుని ముక్కుతో మాట్లాడసాగాడు భద్రం.

"ఏమిటా వాసన భద్రం?" కళ్ళు మూసుకుని ఆలోచిస్తూ అడిగాడు రాజావారు.

"మిగిలిపోయిన కూరగాయలు బయటపారేయడంతో - అవి కుళ్ళిపోయి వచ్చే వాసన ప్రభో" అని చెప్పి నోరు కూడా మూసేసుకున్నాడు భద్రం.

భద్రాశ్వం ఇక భరించలేక వెనక్కి తిరిగింది.

రాజావారికి కోపం పెరిగిపోయింది.

"కూరగాయలు పారేయడానికిటోయ్ భద్రం మనం పండిస్తున్నది?" ప్రశ్నించారు రాజావారు.

"లేదు మహాప్రభో! తిని పారేయడానికి పండిస్తున్నాం" ఆయాస పడుతూ అన్నాడు భద్రం.

"శభాష్! వెంటనే ఓ పని చెయ్యి! రేపటి నుంచీ మార్కెట్‌కి ఒక్క కూరగాయ కూడా వెళ్ళడానికి వీల్లేదు. అన్నీ కొని మన కోట స్టోర్ రూమ్‌లో భద్రం చేసెయ్! అప్పుడు తెలిసొస్తుంది ప్రజలకి వాటి విలువ."

"చిత్తం."

* * *

నెల రోజుల తర్వాత రాజావారితోపాటు హృద్యమైన ఫ్రెంచి మద్యం సేవిస్తున్న రాజావారి కుక్కలు ముక్కులు ఎగబట్టి - చిరాగ్గా లోగొంతుకలో మూలగసాగాయి.

"భద్రం! ఏమిటోయ్ వీటి గోల?"

ముక్కుకి సెంటుగుడ్డ కట్టేసిన భద్రం వినయంగా అన్నాడు "వాసన ప్రభూ! కుళ్ళు వాసన!"

"ఎక్కడోయ్?" అడిగారు రాజావారు.

"మన కోట స్టోర్ రూమ్‌లో ప్రభో!"

"ఇక్కడిదాకా వస్తోందా?"

"చిత్తం ప్రభూ! నెల రోజులుగా కొంటున్న కూరగాయలు మొత్తం అక్కడే వున్నాయ్."

"శభాష్! ప్రజలకి బుద్ధొచ్చిందా?"

"ప్రజలకే ఏమిటి ప్రభూ! మాక్కూడా వచ్చేసింది."

"అయితే వెంటనే ఆ కూరగాయలన్నీ కోటగోడ బయట పారేయించేసెయ్."

— విశ్వనాథ పావనిశాస్త్రి

**How Strange! How Shocking!**

ఈ పిచ్చివాడిని ఎవరో తీసుకువచ్చారు. అతడు పిచ్చి పిచ్చిగా ఏదో వాగుతున్నాడు. పైగా ఆ వాలకం చూస్తేనే తెలుస్తోంది మెంటల్‌గా స్టెబిలిటీ లేదని.

"నీవు చెప్పింది నిజమేనా?" సహనాన్నంతా కూడగట్టుకుని మెల్లగా అడిగాడు మార్టిన్.

"సాహెబ్! నా వృత్తి మీద ప్రమాణం చేసి చెబుతున్నాను. ఇంత అందమైన నెక్లెస్.. నిపుణత.. ఎవరో వృధాచేసి గాజు ముక్కలతో పొదిగిన బంగారపు నెక్లెస్ తయారు చేశారు. చేసిన మనిషి నిపుణత మెచ్చుకోతగ్గది. ఈ నగలో బంగారం నిజమైనది. రాళ్ళు గాజుముక్కలు. అందుకనే నేను చెప్పిన ధర బంగారపు విలువ మాత్రమే."

మళ్ళీ అతడికి పట్టరాని నవ్వు వచ్చింది. బహుశా అతడి జీవితంలో ఇంత హాస్యయుతమైన సంఘటన జరిగి వుండకపోవచ్చు. పకపకా నవ్వుతున్నాడు. ఇంత ఘోరంగా ఫూల్ అయిన ఆంగ్లేయులని అతడు చూసి వుండడు అనుకున్నారు.

ఏదైతేనేం! ఈ తమాషాకి నవ్వాలో ఏడవాలో తేల్చుకోవాలి అనుకున్నాడు మార్టిన్ ఫోర్డ్.

"ఏమిటీ నాన్సెన్స్ మార్టిన్?" లిజ్జీ గట్టిగా డిమాండ్ చేసింది.

"కొంచెం ఓపిక పట్టు లిజ్జీ"

గోల్డ్ స్మిత్ నేపు తిరిగి అన్నాడు.

"ఇదిగో చూడు. నీవు అంటున్నది నిజమేనా? ఈ రాళ్ళు నకిలీవేనా?"

సీరియస్‌గా అన్నాడు బనారసీలాల్ "నా పరికరాల మీద ప్రమాణం చేసి చెబుతున్నాను సాహెబ్. ఆ రాళ్ళు గాజు పెంకులే. ఎవరిచ్చారీ నగని మీకు?"

"దేవీపూర్ మహరాజా!"

బనారసీలాల్ సైలెంట్‌గా అయిపోయాడు.

"ఆ రాజా సాహెబ్ దగ్గర గొప్ప వజ్రాలున్నాయి. మొనగాడి రత్నాలున్నాయి. విలువ లేని వైఢూర్యాలున్నాయి. అతడి ఖజానా మించినది ఈ దేశంలో మరొకటి లేదు" ఒప్పుకున్నాడు.

అవును నిజమే. ఈ సంగతి ఇండియాలో అందరికీ తెలుసు. ప్రస్తుత మహరాజాగారి తాతగారు యుధిష్టిర్ సింగ్‌కి ఓ హాబీ వుండేది. ప్రపంచంలోని మారుమూలల నుంచి అక్కడ దొరికే వజ్రాలని, విలువైన రాళ్ళని కొని పోగుచేసేవాడు. కుటుంబపు సంపద సంతటినీ ఈ హాబీ కోసం వెచ్చించి చివరికి ఖజానా కూడా ఖాళీ చేసే ప్రయత్నంలో వుండగా హఠాత్తుగా చనిపోయాడు. వజ్ర వ్యాపారులు ప్రపంచంలోని అన్ని నగరాల నుంచి దేవీపూర్ సంస్థానాన్ని వెతుక్కుంటూ వచ్చేవారు. పారిస్... లండన్... జినోవా... రోమ్... న్యూయార్క్...

అతడికి పోటీ మరో జెమ్స్ కలెక్టర్. హైదరాబాద్ నిజామ్.

పరిస్థితి ఇలా వుండగా గాజు పెంకులతో నెక్లెస్ చేయించి బహూకరించవలసిన అగత్యం మహారాజాకి ఎందుకు కలిగింది? ఈ బహుమతి ఇవ్వకపోయినా కొంపలు మునిగేది లేదే!

మార్టిన్ ఫోర్డ్‌కి యువ మహారాజు బాగా తెలుసు. అతడిది నవనీత హృదయం. ఫోర్డ్ ఆ సంస్థానంలో మూడేళ్ళపాటు సలహాదారుగా పనిచేశాడు. ఆ సంస్థానపు ప్రజల సంక్షేమానికి దోహదం చేసే ఎన్నో కార్యక్రమాలు ఫోర్డ్ మహారాజాకి నచ్చచెప్పి చేపట్టేలా చేశాడు. సంస్థాన ప్రజల దారిద్ర్యం వదిలేలా- ఇరిగేషన్, చెరువులు, కాలువలు, రోడ్స్... ఇతర సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో ఆ సంస్థానంలో అమలుపరిచారు. వాటివల్ల ప్రజలు సుఖపడ్డారు. మహారాజాకి ప్రజలలో అభిమానం పెరిగింది. ప్రజలు తమ రాజాని

అంతులేని ప్రేమతో ఆదరించేవారు. దానికి ముఖ్య కారణం ఫోర్డ్ సలహాలని రాజాకి తెలుసు. ఎంతో సిన్సియర్‌గా, బాధ్యతాయుతంగా తనకి సలహాలిచ్చి విధి నిర్వహించిన ఆంగ్లేయుడు ఫోర్డ్ అంటే మహారాజాకి గౌరవం.

అందువల్లనే సతీసమేతంగా కారొలైన్ పెళ్ళికి మహారాజా విచ్చేశారు. ఈ రోజుల్లో అది ఎంతో అరుదైన విషయం. మహారాణి రాజప్రాసాదపు గోడలు దాటదు.

మహారాజు మంచి మనిషి.

హృదయమున్న మనిషి.

అయితే ఈ నకిలీ నగ ఎలా వచ్చింది?

ఏం జరిగిందో ఫోర్డ్ వూహించుకోలేకపోయాడు.

అతడికి తెలుసు. తను దేవీపూర్ సంస్థానానికి చేసిన సేవలను దృష్టిలో వుంచుకుని

# పచ్చకోడి

కోటప్పకొండ తిరునాళ్ళు చూసి ఇంటిముఖం పట్టాడు రిక్షా రాముడు కుటుంబంతో సహా. మధ్య త్రోవలో గాలివాన ప్రారంభం అయింది. సందె చీకట్లలో కంగారుగా ఇల్లు చేరుకున్నారు తడుస్తూనే.

గాలివానకు మేకలు చూరు ప్రక్కనే నిలబడి గోడ రుద్దుకుంటూ వుంటే, కోళ్ళు మాత్రం నులక మంచం మీద ముడుచుకొని పడుకున్నాయి. సక్కూబాయి ఇంటికి వస్తూనే ముందు మేకల్ని అదిలించి, కోళ్ళను గాబులోనికి తోలింది. చేతి సంచిని చూరుకు వ్రేలాడదీసింది. దానిలో తిరునాళ్ళలో కొన్న వస్తువులు, పళ్ళు వున్నాయి. పిల్లలకి బట్టలు మార్చి, ప్రొద్దున కాసిన గంజి కొంచెం త్రాగించి నిద్రపుచ్చింది. భర్త రాముల్ని గంజి త్రాగమంటే "నీ యవ్వ వానలో సల్ది గంజి ఏందే - ఏ కోడి కూరో నంజుకుంటూ నాలుగు సంచుల సారా తాగితే స్వరగం కనపడద్ది" అంటూ నసుగుతూనే కాస్త గంజి త్రాగి, నులక మంచంలో ముడుసుకొని పడుకున్నాడు. తెల్లవార్లు ఈదురు గాలివాన కురుస్తూనే వుంది.

తెల్లగా తెల్లారింది. వాన తగ్గినట్లు కాస్త వెలుగు సూర్యుడు జాడ తెలుస్తోంది. ప్రక్క ఇంటి కొండగాడు లగెత్తుకుంటూ వచ్చి "అత్తో! రాత్రి గాలివానకు మీ పచ్చకోడి ఎగిరి మా ఇంట్లో కొచ్చింది. అది మీదో కాదో అని మాయమ్మ అడగమంది' అన్నాడు రొప్పుతూ.

నిద్ర మంచం మీద రాములికి ఈ మాటలన్నీ వినిపిస్తూనే వున్నాయి.

"పచ్చకోడి ఏందిరా కొండా, మా కోళ్ళు అన్నీ ఈడనే వుండాయి. అది మాది గాదు" అంది సక్కూబాయి కళ్ళాపి కొట్టే పని లేదని తడి నేల మీద ముగ్గారవేస్తూ.

రాముడు ఛెంగున లేచి "ఆ కోడి మాదేరా కొండా. మీ అత్త ఒట్టి తెలివితక్కువది. దానికేమీ తెలవదు. ఎల్లి కోడిని పట్రా" అన్నాడు హుషారుగా వేపపుల్ల విరిసి నోట్లో పెట్టుకుంటూ. కొండడు కోడి కోసం లగెత్తాడు.

"ఏందయ్యా - మన కోళ్ళన్నీ వున్నాయి. అది మనది గాందే తేమంటివి ఎందుకు" అంది అయోమయంగా సక్కూబాయి.

"ఛ-నోరుముయ్యి. రాత్రి నుంచి కోడి కూర తినాలని నరాలు జివ్వున లాగేత్తున్నాయి. సుక్కేసుకుని కోడి మాంసం తినాల్సిందే ఈయ్యాల. నాయాల్ది కోడి ఎవరిదైతేనే ఊరికే వచ్చేది మనదే అంటే పోలే! మనమేమన్నా దొంగతనం చేశామా ఏటి" అన్నాడు.

"అత్తమ్మా ఇదిగో పచ్చకోడి మీదేగా" అంటూ చేతులతో ఓ కోడిని పట్టుకుని ఎదురుగా నిలబడ్డ కొండడ్ని చూసి మొగుడు పెళ్ళాలు నోళ్ళు వెళ్ళబెట్టారు. అది వారిదే గాని నిజంగా కోడి కాదు. నిన్న తిరువాళ్ళులో కొన్న రబ్బరు కోడి బొమ్మ.

సక్కూబాయి చూరుకు వ్రేలాడదీసిన సంచి వైపు చూసింది. దానిలో వున్న అరటి పళ్ళ కోసం మేకలు దాన్ని క్రిందకు లాగి చిందర వందర చేశాయి. మిఠాయిలు కోళ్ళు గెలుకుతూ తింటున్నాయి. సంచిలోని రబ్బరు కోడి బొమ్మ మాత్రం లేదు.

—బి. లక్ష్మీభాస్కర్

కృతజ్ఞతతో మహారాజా తన కుమార్తెకు ఇచ్చిన బహుమతి ఆ నెక్లెస్. ఏవో పరిస్థితుల కారణంగా నిజమైన నెక్లెస్ నకిలీ సరుకుగా మారిపోయింది.

అది ఎక్కడ జరిగి వుంటుంది?

మహారాజాకి ద్రోహం చేసి ఆయనతో గాజు పెంకులతో చేసిన నగని బహూకరింప చేసే ధైర్యం ఎవరికి వుంటుంది?

ఈ మోసం వల్ల ఎవరికి లాభం?

నిజమైన వజ్రాలూ, ఎమరాల్డ్స్ ఏమైపోయాయి?

ఫ్లాష్‌లాగా హార్డ్‌కి నిజం తెలిసింది.

ఓ యస్! అలా జరిగివుండాలి.

గోల్డ్ స్మిత్‌కి పది రూపాయిలు ఇచ్చి పంపేశాడు.

మనసు దిటవు పరచుకుని నిర్ణయం తీసుకుని లిజ్జీతో చెప్పాడు.

"ఈ నెక్లెస్‌ని మనం మహారాజాకి తిరిగి పంపేద్దాం."

"నీకేం పిచ్చెక్కిందా మార్టిన్?" అడిగింది భార్య.

"నో మై డియర్ నా మాట విను. ఈ చీప్ నగని మనం వుంచుకోవడంలో అర్థం లేదు. ఈ విషయం బ్రిటిష్ కమ్యూనిటీలో తెలిస్తే వాళ్ళు తెగ సంతోషపడడం అలా వుంచు, మనం నవ్వులపాలవుతాము. అలా కాకుండా రూలు విషయం తెలియచేసి ఓ ఉత్తరం రాసి మహారాజుకి ఈ నెక్లెస్‌ని పంపేస్తే ఆయనకు పరిస్థితి అర్థం చేసుకునే అవకాశం వుంది. డబ్బు కట్టే ఇంత విలువైన హారాన్ని మనం వుంచుకోలేమని ఆయనకు తెలియాలి. కారణాలు అందరికీ తెలియాలి. నూట యాభై రూపాయిలు ట్రెజరీలో కట్టి చవకబారు ఇమిటేషన్ గాజుముక్కల నెక్లెస్ వుంచుకోవడం ఫూలిష్‌నెస్. ఏమంటావు లిజ్జీ?"

"నీ ఇష్టం. ఏదో ఒకటి చేయి మార్టిన్."

ఎలిజబెత్ హార్డ్ నిట్టూర్చింది. భర్త చెప్పిన మాటలు అర్థమయ్యాయి ఆమెకు. ఆ వాదనలోని విజ్ఞతతో ఆమె ఏకీభవించింది. లేచి ఇంటిలోకి వెళ్ళింది. హనీమూన్‌కి వెళ్ళడానికి రెడీ అవుతున్న కుమార్తెతో ఈ దుర్వార్త ఎలాగో చెప్పాలి. పూర్ డియర్! ఎంత నిరుత్సాహపడుతుందో అనుకుంది తల్లి.

అదే సమయంలో తన స్టడీలో కూర్చుని మార్టిన్ హార్డ్ మహారాజా దిగ్విజయ్‌సింగ్ ఆఫ్ దేవీపూర్‌కి ఓ ఉత్తరం రాశాడు.

మై డియర్ మహారాజా,

నేనూ, నా భార్యా, నా కుమార్తె, అల్లుడు అందరమూ- మీరు ఎంతో శ్రమ తీసుకుని వివాహానికి మహారాణీవారితో వచ్చి విజయవంతం చేసినందుకు జీవితాంతం కృతజ్ఞులుగా వుంటాము. మీరు బహూకరించిన అమూల్యమైన బహుమతికి మేము ఏనాటికీ మీ ఋణం తీర్చుకోలేము.

కాని మా ప్రవర్తనా నియమావళి ననుసరించి కొత్తగా మా సర్వీస్‌లో పొందుపరచిన రూల్స్ ఇండియాలో ప్రస్తుతం పనిచేస్తున్న బ్రిటిష్ ఆఫీసర్స్ అందరికీ వర్తిస్తాయి. ఈ నూతన నిబంధనల ప్రకారం మేము ఎవరి వద్దనుంచి విలువైన బహుమతులను స్వీకరించడానికి వీల్లేదు. అందువల్ల మీరు అంత దయతో, ప్రేమతో కారొలైన్‌కి ఇచ్చిన వజ్రాల నెక్లెస్‌ని తీసుకుని మీ వద్ద వుంచుకోవడానికి మాకు శక్తి లేదు. దాని ధర చెల్లించని పక్షంలో ఈ నగ వైస్రాయిగారి ఆఫీస్ ట్రెజరీలో జమ చేయబడుతుంది. అది బ్రిటిష్ రాజవంశానికి చెందుతుంది.

'మహారాజా! మనం మిత్రులం. మీకు నా మీద అభిమానం వుంది. నమ్మకం వుంది. అలాగే మీరంటే నాకు ఎంతో వాత్సల్యం. ఎంతో గౌరవం. మన ఇద్దరి మధ్యా ఎలాంటి అపనమ్మకాలూ రాకూడదని నా నిశ్చయం. మీరు ఈ ఆభరణాన్ని తిరిగి తీసుకోవాలని నా ప్రగాఢమైన కోరిక. అది నా వద్ద వుండడానికి నాకు స్తోమత లేదు. కారొలైన్ అంత ఖరీదైన నెక్లెస్‌ని ధరించే అవకాశం లేదు.

నేను మన స్నేహానికి ఈ ప్రపంచంలోని అన్నింటికన్నా ఎక్కువ విలువ నిస్తాను. మీ సంస్థానంలో పనిచేసి మీ సలహాదారుగా సంస్థాన ప్రజలకు సేవ చేయగలగడం నా అదృష్టంగా, పూర్వ జన్మ సుకృతంగా భావిస్తాను. మీ చల్లని రాజ్యం, మీ మంచి ప్రజలు అందరూ ఎల్లప్పుడూ సుఖంగా వుండాలని కోరుకుంటాము. మళ్ళీ అవకాశం వస్తే సేవ చేయడానికి నేను సిద్ధం.

కాని చివరికి ఓ చిన్న సలహా.

హారాన్ని తిరిగి తమ ట్రెజరీలో భద్రపరిచేముందు ఈ హారంలోని వజ్రాల విలువ మరోసారి బేరీజు వేయించండి. ఎందుకైనా మంచిది. మధ్యకాలంలో ఏమైనా జరిగివుండ వచ్చును.

ఈ బేరీజు జరిగినప్పుడు తమ దివాను చాంద్‌వర్మ దగ్గర వుండేలా చూడండి. అతడికి అన్ని విషయాలు తెలును. వజ్రాల కిమ్మతు, ఇతర వ్యవహారాలు అతడివే కాబట్టి ఇలా చేయమని అర్థిస్తున్నాను.

ఎల్లప్పుడూ మీ మిత్రుడు,

మార్టిన్ హార్డ్, ఐ.సి.ఎస్.,
కమిషనర్, రాన్‌పూర్